"అంచేత ?"

"అంతే-పౌరుషంనిరూపించుకున్నాడు. ఒకే దెబ్బకి రెండు పిట్టల్ని కూల్చాడు. తనో హీరో అయ్యాడు. క్షణికోన్మాదనా వాదనకి - అవకాశం మిగుల్చుకున్నాడు."

"అంటే!" ఎక్కడో నూతిలోంచి వచ్చినట్టు వుంది లక్ష్మిమాట.

"అంతే. మగాడు పెళ్ళాన్ని వదిలేస్తే ఏమీ అనుకోరు. "మొగుడొదిలేసినది" అని ఆమెనే చిన్నబుచ్చి చూస్తారు. ఇక అదే పెళ్ళాం వదిలేస్తే పౌరుషంతో క్షణ క్షణం చస్తుంటాడు. అందుకే- అందుకే అనుమానం రాగానే నరికేశాడు. ఇక ఇద్దరికీ విశ్రాంతి" నిట్టూరుస్తూ అంది శాంత.

"అదేమిటి శాంతా ? ఇది ఆడదానికి అన్యాయం కాదా?"

"అన్యాయమే కాని ఒక విధంగా యిదే మెరుగేమో. పాపం ఆ స్త్రీకి. బ్రతికి నన్నాళ్ళు అనుమానంతో చంపుకుతినే కంటే-ఒక్క వేటుతో ఆమెని నరకం నుంచి విముక్తి చేశాడు మహానుభావుడు. లక్ష్మి- ఇంకా నువ్వు ఎప్పుడీ లోకాన్ని మామూలు కళ్ళతో చూస్తావు? పిచ్చిదానా! వాడు మూమెంటరీ ఇన్‌సేనిటీ ప్లే నెగ్గు కొస్తాడు. చూస్తూండు.... పేపర్లో కాస్త మంచి వార్త చదివినప్పుడు మళ్ళీ ఫోను చెయ్-పెట్టేస్తా." అంది శాంత.

"బాగా చెప్పారు!" అందో మగగొంతు క్రాస్ టాక్ శ్రద్ధగా విని.

లక్ష్మి షాకిచ్చినట్టు ఫోను పెట్టేసింది.

---

టప్! టప్! టప్-

మంచంమీద పడుకుని ఆ రోజు పేపరు చదువుకుంటున్న రాజు వులిక్కిపడి లేచేడు. మళ్ళీ అదే చప్పుడు. కడుపులో బాధ అన్పించింది. తన కిటికీకి ఎదురు కిటికీలో రోజూ సరిగ్గా రాత్రి 9 గం- 10 గం. మధ్య తను ఆ యింట్లోకి వచ్చిన నెలరోజుల నుంచీ వింటున్నాడు. ఒకే ఇంట్లో అయితే ఏదోవిధంగా ఆ చప్పుడు తెలుసుకునేవాడు. రోజూ వినిపించే ఈ చప్పుడులో ఏదో విశేషం వుంది. తప్పకుండా తెలుసుకోవాలి. కానీ ఎలా?




మొదట్లో తన చిన్నప్పుడు తనూ తన ఫ్రెండ్స్ కలుసుకోవాలనుకున్నప్పుడు తను మూడు సార్లు చప్పట్లుకొడితే ఆ పక్క వీధిలోవున్న తన ఫ్రెండ్స్ మళ్ళీ మూడు సార్లు చప్పట్లు కొట్టి తనకి రిప్లై ఇచ్చేవారు. అట్లా ఏ లవర్స్ అయినా ఆ కోడ్ ఉపయోగించుకుంటున్నారేమో అనుకునేవాడు. కానీ ఒకే ఇంట్లోంచి వినపడుతోంది. అదీ కాక ఆ ఇంట్లో వున్నది భార్యా భర్తలే కనుకదానికి సంబంధించినది కాదు. అనిపించింది కానీ. ఏ రోజుకారోజు ఆ చప్పుడుకి కారణం తెలుసుకోవాలనే కుతూహలం పెరిగిపోతోంది.

రాజు ఆ ఇంట్లోకి క్రొత్తగా వచ్చేడు. రాజు వుండే ఆ గది, ఆ యింటి వాళ్ళు ఇంటి వెనగా వంటకోసం ప్రత్యేకంగా కట్టించుకున్న గదిని అద్దెకోసం ఇంకొంచెం మార్పులు చేసి రాజుకిచ్చేరు. అంచేత రాజు తన ఇంటి కిటికీలు తెరిస్తే ఆ పక్క వీధిలో వాళ్ళ ఇంటి కిటికీలు, వాళ్ళ గదీ అంతా కనిపిస్తుంది.

వాళ్ళకీ తనకీ ఆ కిటికీలు మినహా మరే మార్గమూ లేదు. పోనీ ఏ పిల్లలైనా వున్నారేమో వాళ్ళకి. ఆ చప్పుడు గురించి అడుగుదామని చాలాసార్లు చూసేడు. కానీ వాళ్ళకి సంవత్సరం లోపునే వున్న చంటిపిల్ల మాత్రమే వున్నట్లు కిటికీల ద్వారా గ్రహించేడు. నాకెందుకులే అని వూరుకుందామనుకున్నా ఈ రోజు ఉదయం చూసిన సంఘటనతో ఎందుకో మనసులో చాలా బాధగా వుండి ఏ పనీ చెయ్యబుద్ధి పుట్టడం లేదు.

రోజూలాగే వంట చేసుకుని, తిని, 10 గంటలకు ఆఫీసుకి తయారయి, కిటికీలు మూసేయడాన్కి కిటికీ దగ్గరకి

# రిఫండ్ ప్లీజ్

కురువాడ సురేష్



ట్రింగ్ ట్రింగ్ ట్రింగ్:

"హలో రైల్వే ఎన్‌క్వయిరీ. నేను విజయవాడ నుండి హైదరాబాదుకు రిటర్న్ టికెట్ ఉపయోగించుకోలేదు. ఆ మేరకు స్టేషన్ మాస్టర్ నుండి సర్టిఫికెట్ తీసుకున్నాను. ఎక్కడ కాన్సిల్ చేయాలో కాస్త తెలియచేస్తారా ?"

"హలో అది రిటర్న్ టికెట్టన్నారు కదూ. స్టేషన్ మాస్టరుకు ఫోన్ చేసి కనుక్కోండి."

"థాంక్సండి".

ట్రింగ్ ట్రింగ్.

"హలో స్టేషన్ మాస్టర్ ప్లీజ్"

"హలో సార్ నేను.... కాస్త తెలియచేస్తారా?"

"ఓ ఐసీ. మీరు దయచేసి సికింద్రాబాద్ రిజర్వేషన్ కౌంటర్‌కు ఫోన్ చేసి కనుక్కోండి."

"థాంక్స సర్"

ట్రింగ్ ట్రింగ్

"రిజర్వేషన్ కౌంటర్ ప్లీజ్"

"నేను........ తెలియజేస్తారా?"

"ఏ ట్రయినుకు టికెట్ కొన్నారు?"

"గోదావరి ఎక్స్‌ప్రెస్"

"హైదరాబాదు స్టేషన్‌లో ఫస్ట్ క్లాస్ రిజర్వేషన్ కౌంటర్‌కు చెయ్యండి. మీ పని కావచ్చు."

"థాంక్స."

"హలో, హైదర్బాద్ రిజర్వేషన్ కౌంటర్ ప్లీజ్"

"నేను...............దయచేసి కరెక్ట్ ప్రొసీజర్ తెలపండి"

"మీ దగ్గర టికెట్ వుందా ?"

"లేదండి. ప్రయాణించలేదని తెలుపుతూ స్టేషన్ మాస్టారి దగ్గర తీసుకున్న సర్టిఫికెట్ వుందండి."

"అయితే మీరు రైల్‌నిలయమ్‌కు ఫోన్ చేయండి. అసిస్టెంట్ కమర్షియల్ సూపరింటెండెంట్ (కాన్సిలేషన్) మీ విషయంలో సహాయం చేయగలరు."

"ఓ. అలాగా చాలా థాంక్సండి."

ట్రింగ్ ట్రింగ్.

"హలో. రైల్ నిలయం ఎ. సి. ఎస్. (రిఫండ్స)."

"సార్ నేను...... ప్లీజ్ హెల్ప్‌మీ."

"మీది రిటర్న్ టికెట్టా."

"అవును సార్."

"టికెట్ ఎక్కడ కొన్నారు?"

"సికింద్రాబాద్ స్టేషన్‌లో కొన్నానండి."

"అలాగా మరి అక్కడ ఫస్ట్‌క్లాస్ రిజర్వేషన్ కౌంటర్‌కు వెళ్ళండి."

"కానీ వాళ్ళు. మీకు ఫోన్‌చేసి కనుక్కోమన్నారు."

"సారీసికింద్రాబాద్ స్టేషన్‌లో కొన్న టికెట్టు స్టేషన్‌మాస్టరే రిఫండ్ చెయ్యాలి"

"కానీ స్టేషన్ మాస్టర్‌ను కాంటాక్ట్ చేసాను. ఆయన ఏమీ చేయలేనన్నారు."

"మరి ఇంకెవరిని కాంటాక్ట్ చేయమంటారు?"

"ఎంక్వయిరీ కౌంటర్‌కు ఫోన్ చేసి కనుక్కోండి."

"హా! హతోస్మి" ★

---

వచ్చేడు రాజు. ఆ ఎదురు కిటికీల ఇంట్లో ఆమె వాళ్ళ కిటికీకి, తన కిటికీకి తాడు కట్టి గుడ్డలు ఆరేసుకుంటోంది. కళ్ళు ఎర్రగా వుండి మాటిమాటికీ కళ్ళు ముక్కూ తుడుచుకుంటోంది. తను కిటికీ దగ్గర చూస్తున్నట్లు గ్రహించి తలవంచుకుని గబగబా లోపలికి వెళ్ళిపోయింది.

దాంతో తన అనుమానం బలపడింది. రోజూ రాత్రుళ్ళు బాగా తాగేసి వచ్చి ఆ ఇంటాయన ఈవిడని కొడుతూంటాడు. అయినా అంత అందమైన ఆవిడ్ని కొట్టడానికి అతనికి చేతులెలా వచ్చాయో అనుకుంటూ ఆఫీసు కెళ్ళిపోయాడు.

అంతలో ఎదురు కిటికీలోంచి "కేర్" మంటూ చంటిపాప ఏడుపూ, దాంతోపాటే టప్! టప్ మంటూ మళ్ళి ఆ చప్పుడూ వినపడ్డంతో ఈ లోకంలోకి వచ్చేడు.

ఛీ!ఛీ! ఏం మగాడు? (తనూ మగాడే అన్న సంగతి అ కాసేపూ మర్చిపోయాడు) పెళ్ళి చేసుకుని త న నే నమ్ముకుని వచ్చిన ఆడదాన్ని అలా బాధిస్తాడా? పాపం ఆవిడకి ఎవరూ లేనట్లున్నారు. లేకపోతే ఈ రోజుల్లో అలా దెబ్బలుతింటూ పడివుండే ఆడవాళ్ళెవరున్నారు. ? నాలుగూ అడిగేసి వద్దామని లేచి షర్టు వేసుకుని బయల్దేరాడు.

కానీ వెళ్ళి ఏం చెప్పాలా ? ఎలాగా అని ఆలోచించిన రాజుకి ఒక మంచి ఉపాయం తట్టింది.గబగబా తన జేబులో పెన్నూ ఓ దువ్వెన తీసి వీధి కిటికీలోంచి ఆ పక్కకి పడేశాడు. తనకా ఐడియా ఇచ్చిన తన బుర్రని అభినందించుకుంటూ వాళ్ళ ఇంటి ముందుకెళ్ళాడు రాజు.

తలుపుకొట్టి పిలుద్దామా అనుకొని-మళ్ళి వద్దులే అని ఆగి. ఎవరైనా అడిగితే ఆ పెన్నూదువ్వెన తీసుకుంటున్నానని చెప్పొచ్చులే అని తన కిటికీదగ్గరకు వెళ్ళబోయాడు.వాళ్ళ కిటికీదగ్గరనుంచి మాటలు వినబడుతుంటే అక్కడే నిలబడి వినసాగేడు.

"అబ్బ : ఏంటండీ! రోజూ మీరలా టఫాటఫా మంటూ కొడుతుంటే ఎవరైనా వింటే ఏమో అనుకుంటారు. చాలుగానీ ఇంక పడుకోండీ" అంటోంది ఆమె.

"ఎవ్వరూ ఏదీ అనుకోరుకానీ ఇందులో ఏ ఒక్కదాన్ని వదిలినా మనపనయిపోతుంది. మనల్ని పీల్చి అదీ దున్నపోతులా తయారవుతుంది తెలుసా!"

"తెలుసు! కానీ ఈ రోజేం జరిగిందో తెలుసాండీ! నేను కూరలోకి ఉల్లి మసాలా రుబ్బుకొని. గుడ్డలు ఆరేసుకుని వచ్చి ముఖం కడుక్కుందామనుకొని ఈ పక్క సందులో బట్టలు ఆరేస్తున్నాను. అసలే ఉల్లి రుబ్బి నీళ్ళు కారుతుంటే దానికి సాయం ఆ ఎండ తగిలి కళ్ళు ఇంకా ఎక్కువగా నీళ్ళు కారిపోతున్నాయి. ఆ పక్క కిటికీలోంచి అతనెవరో అలా చూస్తూండిపోయాడు. ఇదేమిటా ఈవిడ ఇలా ఏడుస్తోందీ అనుకుంటాడేమో అని సిగ్గేసి బుర్రవంచుకుని గబగబా వచ్చేశాను. లోపలకొచ్చి కిటికీలోంచి చూస్తే అతనింకా అక్కడే ఆలోచిస్తూ నిలబడిపోయాడు. భలే నవ్వొచ్చిందిలెండి...."

అతను కూడా నవ్వేసి "ఆ! అయిపోయాయికానీ. లైటార్పేయ్ పడుకుందాం" అంటున్నాడు. రాజు ఆశ్చర్యం నుంచి తేరుకుని కిటికీ సందులోంచి లోపలికి చూశాడు. ఆమె లైటార్పడానికి మంచం మీంచి దిగుతోంది.

ఎవరూ చూడలేదు కదా అనుకుంటూ అటూ ఇటూ చూసి ఇంటిదారి పట్టేడు రాజు. ★